ఆటో డ్రైవర్లకు 15 లక్షల ప్రమాద బీమా

- అందించిన గౌడిచర్ల వెంకటేష్
- కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు

ప్రమాద బీమాను అందజేస్తున్న గౌడిచర్ల వెంకటేష్

శంకర్‌పల్లి, ఆగస్టు 17(ప్రభన్యూస్): శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు గౌడిచర్ల వెంకటేష్ తమ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లకు 15 లక్షల రూపాయల విలువైన ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పరిధిలో దాదాపు 100 మంది ఆటో డ్రైవర్లకు ఆయన ఈ సౌకర్యాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోజు ఆటోను తోలుతూ జీవనం సాగిస్తున్న 100 మంది కుటుంబాలకు న్యాయం చెయ్యాలనే సంకల్పంతో వారికి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నానని, కుటుంబాలు కుటుంబాలు ప్రమాదాల బారిన పడి వీధిన పడుతున్నాయని, ప్రమాదాలు జరిగిన పరిస్థితుల్లో ఒక్కో కుటుంబాన్ని ఒక్కో భాద కబళించి వేస్తున్నదని ఆయన ఆవేదనతో అన్నారు. భగవంతుడు మాకు కల్పించిన దాంట్లో కొంత మాతో కలిసి జీవనం సాగించే వారికి తోడ్పాటు అందించేందుకు ఉపయోగపడుతూ ఉండడం మహద్భాగ్యంగా భావిస్తున్నామని, వారు నిండు మనసుతో మమ్మల్ని ఆశీర్వదించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ... మా కుటుంబాల గురించి ఆలోచించి అనుకోని సంఘటనలలో మాకు జరిగే అన్యాయాలను గుర్తించి 15 లక్షల రూపాయల ప్రమాద బీమా ను అందించడానికి ముందుకు వచ్చిన మా అందరి ఆపద్బాంధవుడు గౌడిచర్ల వెంకటేష్ కు ఆటో డ్రైవర్ల కుటుంబ సభ్యులు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు.

శంకరపల్లి బంద్ సంపూర్ణం

- సహకరించిన వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు.
- బందును విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

శంకర్‌పల్లి ప్రధాన కూడికలో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాల నాయకులు

శంకర్‌పల్లి, ఆగస్టు 17(ప్రభన్యూస్) : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక శంకర్‌పల్లి ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పట్టణ బంద్ సంపూర్ణంగా పూర్తయింది. పట్టణంలోని వ్యాపార సంస్థలు అన్ని వర్గాల ప్రజలు హిందూ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుకు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మానవతా విలువలను పక్కనపెట్టి మతచాందసవాదంతో ఊగిపోతూ బంగ్లాదేశ్‌లో హిందువులను ఊచ కోత కోస్తూ ఆ దేశం మెజారిటీ ప్రజలు చేస్తున్న అనాగరిక చర్యలను మనుషుల అన్న ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్ లో హిందువులు స్వేచ్ఛ జీవితాలు కొనసాగించేలా అక్కడి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీ లైన హిందువులపై దాడులు చేస్తూ ఉంటే భారత ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హిందువులపై దాడులు చేస్తున్న మానవ మృగాలను అట్టంటి చేయాల్సిన బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వానిదేనని వారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు భారత ప్రభుత్వం మరింత గట్టిగా హెచ్చరించాలని వారు డిమాండ్ చేశారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన శంకర్‌పల్లి పట్టణ బంద్ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం కావడంతో పట్టణ ప్రజలకు హిందూ ఐక్యవేదిక వారు కృతజ్ఞతలు తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- మండల పంచాయతీ అధికారి కరీం

గ్రామాలను తనిఖీ చేస్తున్న మండల పంచాయతీ అధికారి కరీం

కుల్కచర్ల, ఆగస్టు 17(ప్రభ న్యూస్): విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల పంచాయతీ అధికారి కరీం అన్నారు. శనివారం కుల్కచర్ల మండలం పరిధిలోని వాల్యనాయక్ తండ, పటేల్ చెరువు తండా, దాస్య నాయక్ తండ గ్రామ పంచాయతీలలో తనిఖీ చేసి గ్రామపంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి నర్సరీ, క్రిమిటోరియం, పల్లె ప్రకృతి వనంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. తాండలోని పరిసరాలు దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. గ్రామ ప్రజలందరూ సహకరించాలని గ్రామస్థులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా చూసుకోవాలన్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దోమల గూర్చి ఫాగింగ్ చేయాలని సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. ప్రతి ఒక్కరు తమ ఇంట్లో మొక్కలు నాటడంతో పాటు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తమ బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటాలని అన్నారు. పాఠశాలలలో అవెన్యూ ప్లాంటేషన్ రెండు లేదా మూడు వరుసలలో గుల్మోహర్ చెట్లను నాటాలని సూచించారు. చెట్ల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వినికిడి పరీక్ష వైద్య శిబిరం

చేవెళ్ల, ఆగస్టు 17(ప్రభన్యూస్) : చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ సత్య సాయి హాస్పిటల్‌లో ఉచిత మెగా వినికిడి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఆడియాలజిస్ట్ డాక్టర్.ఎం.కృష్ణయ్య, డాక్టర్. గోపాల్ తెలిపారు. నేడు (ఆదివారం) వినికిడి లోపం ఉన్నవారికి, పుట్టుకతో చెవిటి మరియు మూగ వారికి మరియు వయసుతో పాటు వచ్చే వినికిడి లోపం ఉన్న వారికి ఉచితంగా వినికిడి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. వినికిడి లోపం ఉన్నవారికి డాక్టర్. ఎం.కృష్ణయ్య, డాక్టర్. గోపాల్ ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో వినికిడి పరీక్షలు నిర్వహిస్తారని నిర్వాహకులు డాక్టర్. జి. రాజు చెప్పారు. వినికిడి లోపం ఉన్న వారికి అందించే నాణ్యమైన పరికరాలపై రాయితీ సౌకర్యం కూడా లభిస్తుందని స్పష్టం చేశారు. చేవెళ్ల పట్టణ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9082172700, 8328393002 సంప్రదించాలని వివరించారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విఠల్ నాయక్
- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

క్షీరాభిషేకం చేస్తున్న విఠల్ నాయక్

కుల్కచర్ల, ఆగస్టు 17(ప్రభ న్యూస్) : రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విఠల్ నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షిస్తూ, అదేవిధంగా నూతన గ్రామ పంచాయతీకి దీప్లా నాయక్ తండాను గెజిట్ కావడం పట్ల శనివారం మండల పరిధిలోని దీప్లా నాయక్ తండాలో రైతులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాల్విడ్ మాజీ ఎంపీటీసీ మాణిక్యమ్మ, గ్రామస్తులు సురేష్, బాలుపవర్, శంకర్, గోపాల్, మంగేష్, రాములు, దశరథ్, కిషన్, బబ్లూ, సోను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్గొండగూడా ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్

పాఠశాలలో రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

షాబాద్, ఆగస్టు 17(ప్రభన్యూస్) : సోదరీ, సోదర ప్రేమాభిమానాలకు గుర్తుగా నిర్వహించే రక్షాబంధన్ కార్యక్రమాన్ని శనివారం షాబాద్ మండల పరిధిలోని ఎల్గొండ గూడా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే ప్రధానోపాధ్యాయులు మల్లేష్ గౌడ్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రాణకోటికి స్వచ్ఛమైన గాలిని అందిస్తున్న చెట్లకు రాఖీ కట్టారు. అలాగే దేశాన్ని కంటికి రెప్పల కాపాడుతున్న సైనికులకు విద్యార్థులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **28.08.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510318	బోత్ అర్జున్	తండ్రి రోతాస్ హరిసింగ్	6 210 అత్వెల్లి, కెవి రంగారెడ్డి, మేడ్చల్, తెలంగాణ -501401	29/01/2024	59123.94

వేలం తేది : 28.08.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్